విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

భూ హక్కు పత్రాలపై సమీక్ష

విశాలాంధ్ర-మచిలీపట్నం : సీసీఎల్ఏ సాయి ప్రసాద్, అదనపు సిసిఎల్ఏ ఎ ఎం డి ఇంతియాజ్ గురువారం వెలగపూడి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాల్లో రీ సర్వే పురోగతి, రెండో దశ భూ హక్కు పత్రాల పంపిణీ పురోగతి, మూడో దశ స్టోన్ ప్లాంటేషన్ పురోగతి, ఆన్లైన్ సబ్ డివిజన్ పురోగతి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ కలెక్టరేట్ నుండి వీసీ లో పాల్గొన్నారు. జిల్లా ప్రగతి కలెక్టర్ సిసిఎల్ఏకు వివరిస్తూ రెండో దశ భూహక్కు పత్రాల పంపిణీ సంబంధించి 30, 159 భూ హక్కు పత్రాలు జిల్లాకు రాగా, వీటిలో 27,802 పంపిణీ గావించినట్లు తెలిపారు. మూడో దశ స్టోన్ ప్లాంటేషన్ సంబంధించి జిల్లాకు వచ్చిన 2282 స్టోన్స్‌కు గాను, 1978 స్టోన్ ప్లాంటేషన్ జరిగిందన్నారు. మూడో దశ రీసర్వే డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో జిల్లాలో 132 గ్రామాలలో రీసర్వే చేపట్టగా ఇప్పటివరకు 10 గ్రామాల్లో పూర్తయింది అన్నారు. సర్వే ఏడి టి వెంకటేశ్వరరావు వీసీ లో పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా శానిటేషన్ : చోరగుడి

విశాలాంధ్ర-గుడివాడ : పట్టణంలో శానిటేషన్ అస్తవ్యస్తంగా తయారైందని మున్సిపల్ మాజీ మున్సిపల్ ప్రతిపక్ష నేత చోరగుడి రవికాంత్ ఆరోపించారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ మున్సిపాలిటీలో శానిటేషన్ అస్తవస్తంగా ఉందన్నారు. మెప్మాలో అవినీతి పెరిగిపోయిందన్నారు. డెంగు జ్వరాలుతో ప్రజలు అసుపత్రి పాలైవుతునరన్నారు. టిట్కో గృహాల విషయంలో లబ్ధిదారులకు అన్యాం చేస్తురని ఆరోపించారు. ఎమ్మెల్యే కొడాలి నాని దృష్టికి ఈ విషయలు తీసుకు వెళ్ళి శానిటేషన్ సక్రమంగా అములు అయి విధంగా చూస్తానన్నారు. వెంటనే అధికారులు స్పందించి శానిటేషన్ పూర్తిస్థాయిలో జరిగేల చర్యలు తీసుకోవలన్నారు.

మాథ్స్‌మెటిక్స్‌లో ఆర్ఎంఓకు అర్హత సాధించిన విద్యార్థులు

విశాలాంధ్ర-గుడివాడ : ఇటీవల జరిగిన మాథ్‌మెటిక్స్ జాతీయ టీచర్స్ అసోసియేషన్ నిర్వహించిన ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫైర్ మాథ్‌మెటిక్స్ ఐఓక్యూఎం పోటి పరీక్షలో డా॥ కె.కె ఆర్ గౌతమ్ స్కూల్ 16 మంది విద్యార్థిని విద్యార్థులు విజయం సాధించినట్లు ఫ్యాక్ట్ ప్రిన్సిపల్ ఎం.రామిరెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల 29న జరగబోయే లెవల్ ఆర్ఎంఓకు 16 మంది ఎంపిక అయినట్లు తెలిపారు. ఇంతటి ఘనం విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను అయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్స్ ఎం.సత్యారామ్, పి.ఎల్ ప్రసాద్, కె.జ్యోతి, బబ్రినా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునిగా జొన్నలగడ్డ

విశాలాంధ్ర-ఘంటసాల: ఉత్తమ ఉపాధ్యాయునిగా మహాత్మా గాంధీ జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు జొన్నలగడ్డ రామారావు పురస్కారం అందుకోవటం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పేర్కొన్నారు. ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం' సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయునిగా పురస్కారం అందుకోవడం ఆయనకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అవనిగడ్డ ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం జరిగిన ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో నియోజక వర్గ స్థాయిలో జరిగే ఉత్తమ ఉపాధ్యాయులకు ఇచ్చే పురస్కారములకు ఘంటశాల జిల్లా పరిషత్ హైస్కూలు నుండి జొన్నలగడ్డ రామారా (పి జి టి ఉపాధ్యాయులు) ఉత్తమ అవార్డును ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల రైతు విభాగం చైర్పర్సన్ కడవకొల్లు నరసింహారావు చేతులు మీదగా అందుకున్నారు. అవార్డు స్వీకరించిన రామారావు కు పాఠశాల విద్యకుటుంబం తరపున ప్రధానోపాధయులు శ్రీరంగవల్లి ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

రోజా నీవు మాట్లాడితే తప్పులేదు కానీ, నిన్ను అంటే తప్పా!

విశాలాంధ్ర-గుడివాడ : నేడు నన్ను తిట్టారు, మా అమ్మను, నా కూతుర్ని తిడుతున్నరంటు బోరు బోరున ఏడుసున్న రోజాను చూస్తుంటే అసహయం ఉందని తెలుగు మహిళా రాష్ట్ర నాయకురాలు సాయిన పుష్పవతి, సర్పంచ్ మానేపల్లి ఝాన్సీ, యార్లగడ్డ సుధారాణి, గోర్ల శ్రీలక్ష్మి, కొల్లి రమ్యలు అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ నేడు రోజా మహిళ అని గుర్తుకు రావడం గొప్ప విషయమన్నారు. రాజకీయాల్లో హుందాతనంగా ఉండాలి గాని ఇలా దిగజారుడు మాటలు మాట్లాడటంతో కుటుంబాలు రోడ్డున పడతాయని ఇప్పటికైనా గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. మరొకసారి ఇటువంటి మాటలు మీరు గాని మీరు నాయకులు గానీ మాట్లాడినట్టు ఉంటే దాన్ని తగ్గట్టుగా మేము కూడా స్పందిస్తామన్నారు ఈ సమావేశంలో తెలుగు మహిళ నేతలు వేమూరి సుజాత, మాదాల సునీత, యలమంచిలి సుష్మ, బొర్రా శాంతి, వేమూరి ప్రతిమ, పిన్నమనేని పద్మావతి, ఉప్పల ధనలక్ష్మి, పిన్నమనేని శివనాగేశ్వరమ్మ, భీమవరేపు పార్వతి, నిమ్మగడ్డ శశికళ, పొట్లూరి రమాదేవి, చేవూరు ఆదిలక్ష్మి, బొడ్డు అనిత పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి గౌరవమైనది : ఎమ్మెల్యే సింహాద్రి

విశాలాంధ్ర-అవనిగడ్డ : అన్ని వృత్తుల్లోకెల్లా గౌరవప్రధమైనది అని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. గురువారం నియోజకవర్గ వై.యస్.ఆర్ పార్టీ కార్యాలయ ఆవరణ అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను కోడూరు ఎం.ఇ.ఓ తుంగల రామదాసు అధ్యక్షతన నిర్వహించారు. ఎం.ఎల్.ఎ సింహాద్రి మాట్లాడుతూ వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రధమైనదని, ఉపాధ్యాయుడు ఏ దేశం, రాష్ట్రం, జిల్లా, ఎక్కడకూ వెళ్ళిన ఏదోక విద్యార్థి గురువుకు నమస్కరించి, మీరు నాకు పాఠం చెప్పిన గురువు అని గుర్తు చేసుకుంటారని, విద్యార్థి భవిష్యత్తుతో పాటు రాష్ట్ర దిశ దశను మార్చేది కూడా ఉపాధ్యాయుడేనని అటువంటి ఉపాధ్యాయులను గౌరవించుకోవడం మన సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిలుగా పాల్గొన్న ఎపీ హ్యూమన్ రైట్స్ నేషనల్ చైర్ పర్సన్ తారా, రిటైర్డ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఓంకార్ నాగభూషణం, శిశువిద్యామందిరం రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయుడు ఆకుల రత్నారావు, ఎస్.వి.ఎల్ విద్యా సంస్థల డైరెక్టర్ దుట్టా ఉమామహేశ్వరరావు లతో పాటు అవనిగడ్డ, నాగాయలంక, ఘంటశాల మండలాల ఎం.ఒ.ఓ లు, మాట్లాడుతూ నేడు విద్యలో వస్తున్న మార్పుకు అనుగుణంగా విద్యాభోదన చేయాల్సి ఉంటుందని విద్యార్థుల నడవడికను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారి ప్రవర్తనపై వారి తల్లిదండ్రులకు తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు. కృష్ణా, గుంటూరు ఉమ్మడి జిల్లాల రైతు విభాగ జోనల్ ఇన్‌చార్జ్ కడవకొల్లు నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదలను దృష్టిలో పెట్టుకుని విద్యకు, వైద్యానికి ప్రధాన్యం ఇచ్చి, అన్నీ సకల సౌకర్యాలు కల్గించారని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన ఉపాధ్యాయులను మండలానికి 10 మంది చొప్పున 60 మంది ఉపాధ్యాయులను దుసాలువా, పూలమాలలు, మెమోంటోలతో ఘనంగా సత్కరించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,6 మండలాల ఎం.ఇ.ఓ 1,2 లు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కలెక్టరేట్‌ను శుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : కలెక్టర్ కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచి, సుందరంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళిక బద్ధంగా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ చాంబర్లో డిఆర్ఓ పి. వెంకటరమణ తో కలిసి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలెక్టరేట్ సుందరీకరణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో జిల్లా కేంద్రం మచిలీపట్నం అయినప్పటికీ పెద్దగా పట్టించుకునేవారు కాదని, కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ప్రాముఖ్యత సంతరించుకుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న కలెక్టరేట్ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కలెక్టరేట్ లోకి అడుగుపెడితే ఒక మంచి భావన కలిగే విధంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ఒక ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఇందుకోసం కలెక్టరేట్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. వర్షం పడితే గుంటల్లో, తగ్గు ప్రాంతాల్లో నీళ్లు నిలిచి ఇబ్బందికరంగా ఉందని ఆ ప్రాంతాల్లో నీరు నిలువ ఉండకుండా మట్టితో పూడ్చి వేయాలన్నారు. కలెక్టరేట్లో కురిసే వర్షపు నీరు సరైన మార్గంలో ప్రవహించి బయటకు వెళ్లే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి కార్యాలయానికి వెళ్లేందుకు సరైన అంతర్గత రహదారులను ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టరేట్ లోని ఆస్తులన్నీ భద్రంగా ఉండాలంటే చుట్టూ ప్రహరీ అన్ని విధాలా పటిష్టంగా బాగుండాలన్నారు. ప్రధాన ప్రవేశ మార్గం వద్ద ఒక హెూంగార్డును నియమించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టరేట్ సుందరీకరణలో భాగంగా పచ్చని తోట, వచ్చిన ప్రజలు కూర్చోవడానికి సౌకర్యంగా బల్లలు, సరైన పార్కింగ్ ప్రదేశాలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టరేట్లో ఒక కాన్ఫరెన్స్ హాలు నిర్మించేందుకు ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశమై కలెక్టరేట్ లోఅభివృద్ధి పనుల గురించి సమీక్షించడం జరుగుతుందన్నారు. కలెక్టరేటుకు వచ్చే మార్గంలో ఉన్న దెబ్బతిన్న బాల భవన్ భవనాన్ని పడగొట్టేయాలన్నారు. ఈ సమావేశంలో డిపిఓ నాగేశ్వర్ నాయక్, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ ముడా విసి రాజ్యలక్ష్మి, ఉద్యాన అధికారి జ్యోతి, డిటిసి సీతాపతి రావు, ఆర్ అండ్ బి ఇంజనీర్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి, డీఎల్డీవో సుబ్బారావు, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసు తదితర అధికారులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పరిపాలనతోనే రాష్ట్ర అభివృద్ధి : మంత్రి జోగి

విశాలాంధ్ర-పెడన : అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా సీఎం జగన్ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని ఆయన సమర్థవంతమైన పరిపాలనలోనే రాష్ట్రఅభివృద్ధి సాధ్యపడుతుందని రాష్ట్ర గృహ నిర్మాణశాఖమంత్రి జోగి రమేష్ అన్నారు. గురువారం మధ్యాహ్నం ఆయన పెడన మండలం నందమూరు గ్రామం నుంచి జింజేరు మీదుగా అచ్చయ్యవారి పాలెం గ్రామం వరకు 5.5 కిలోమీటర్ల నిడివి గల రహదారిని ఎం జె ఎస్ ఆర్ పి ఎస్ 2 కోట్ల రూపాయల నిధులతో నిర్మించనున్న నూతన రహదారి పనులకు భూమి పూజ నిర్వహించి పనులను మంత్రి జోగి రమేష్ ప్రారంభించారు. అనంతరం పెడనమండలంఅచ్చయ్యవారిపాలెం గ్రామంలో జలజీవన్ మిషన్ ప్రాజెక్ట్ లో భాగంగా రూ.20 లక్షలతో ఇంటింటికి మంచినీటి కుళాయి ఏర్పాటు పైపులైను నిర్మాణం పనులను ప్రారంభించారు. మంత్రి జోగి రమేష్ మండలంలోని జింజేరు సచివాలయ పరిధిలో అచ్చయ్యవారి పాలెం, గౌడపాలెం జింజేరు గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ స్థానిక ప్రజలతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలకు ఇళ్ల స్థలాలు, పింఛన్లు, ఆరోగ్యశ్రీ, నవరత్నాల పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, మౌలిక సదుపాయాల కల్పనకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని, ప్రజా హృదయాలలో ఆయన ఎదుగుదలను చూసి ఓర్వలేని అసూయ ప్రతిపక్ష నేతలు కొందరు తమ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ఇది ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెడన ఏఎంసీ చైర్ పర్సన్ గరికపాటి చారుమతి రామానాయుడు, పెడన ఎంపీపీ రాజులపాటి వాణి అచ్యుత రావు, పెడన మండల పార్టీ అధ్యక్షుడు కొండవీటి నాగబాబు, నందమూరు గ్రామ సర్పంచ్ పరస నరసింహారావు, జింగేరు గ్రామ సర్పంచ్ వేముల సత్యనారాయణ, చిన జింజర్ గ్రామ సర్పంచ్ చిత్తజల్లు నరసింహస్వామి, ఎంపీడీవో రెడ్డయ్య, తహసిల్దార్ మధుసూదన్ రావు, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'తో పేదలకు వైద్యసేవలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించడంలో ఎమ్మెల్యే ప్రతి గ్రామం తిరుగుతూ పేద ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని ఎంపీపీ అన్నారు. మండలంలోని చినపారుపూడి సచివాలయ పరిదిలో జరిగిన "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ఎంపీపీ పాల్గొన్నారు. ఏ సమస్య వచ్చినా, ఏ సంక్షేమ పథకమైనా పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించటానికి తన శక్తికి మించి పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సేవా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ల సోమేశ్వరరావు,ఆ పార్టీ జిల్లా కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్ద కే ప్రభుత్వ వైద్యం

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రభుత్వం తమ వైద్యాధికారులు లను ప్రజల వద్దకు పంపి వారి ఆరోగ్యమే ధ్యేయంగా పనిచేస్తుందని యంపిడిఓ విఠల్ పాల్ అన్నారు. గురువారం ఐనంపూడి లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది.ఈ సందర్భంగా వైఎస్ యంపిపి కొడమంచిలి మహేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించటమే మన ముఖ్యమంత్రి లక్ష్యమని అన్నారు.తొలుత వైద్య శిబిరాన్ని సర్పంచ్ యేనుగ బేబి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డి కె.వెంకటేశ్వర రావు, వైస్ సర్పంచ్ బొల్లా వెంకటేశ్వరరావు కపిలేశ్వరపురం వైద్యాధికారి బాలాజీ, సిబ్బంది వైసీపీ నాయకులు యేనుగ వెంకటేశ్వరరావు టి.బోసుబాబు గంజాల సీతారామయ్య టి.రాజేంద్ర ప్రసాద్ సెక్రటరీ విజయ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు దారుణం

విశాలాంధ్ర-గుడివాడ : మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 23వ రోజు తెలుగు మహిళాలు చేస్తున్న దీక్షలను టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, సర్పంచ్ కాకరాల సురేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు దారుణమని, చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వం ఎన్నో కేసులు పెట్టిన కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కంచర్ల సుధాకార్, మజ్జాడ నాగరాజు, తెలుగు మహిళ రాష్ట్ర నాయకురాలు సాయిన పుష్పవతి, పట్టణా అధ్యక్షా కారదర్శులు యార్లగడ్డ సుధారాణి, గోర్ల శ్రీలక్ష్మి, నాయకలు కొల్లి రమ్య, మదాల సునీత, పోలకొండ సర్పంచ్ మానేపల్లి ఝాన్సీకుమారి, యలమంచిలి సుష్మ, వేమూరి సుజాత, బొర్రా శాంతి, వేమూరి ప్రతిమ, పిన్నమనేని పద్మావతి, ఉప్పల ధనలక్ష్మి ,పిన్నమనేని శివనాగేశ్వరమ్మ, భీమవరేపు పార్వతి, నిమ్మగడ్డ శశికళ, పొట్లూరి రమాదేవి, చేవూరు ఆదిలక్ష్మి, బొడ్డు అనిత, తదితరులు పాల్గొన్నారు.

దుర్మార్గ పాలన పోవాలి- కాగిత

విశాలాంధ్ర-పెడన: గతనాలుగున్నర సంవత్సరాల నుండి రాష్ట్రంలో దుర్మార్గ పాలన నడుస్తుందనిరాష్ట్రంబాగుపడాలంటే ఈ పాలన నశించాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కృష్ణ ప్రసాద్ అన్నారు ..ఈ మేరకు ఆయన పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రజలను మోసపూరిత మాటలతో వంచిస్తున్నాడని అటు రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి దోచుకుంటుంటే ఇటు నియోజకవర్గాన్ని స్థానికమంత్రి దోచుకుంటున్నాడని వాపోయారు. స్కిల్ డెవలప్మెంట్ స్కీం సంబంధించిన దొంగ సాక్ష్యాలు సృష్టించి తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు చేశారని ఇది ముమ్మాటికి రాజకీయ కక్షేనని తెలిపారు. ఇటువంటి దుర్మార్గ పాలన రాష్ట్రం నుండి తరిమికొట్టేందుకే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం టిడిపి తో జతకట్టాడని అన్నారు. పవన్ కళ్యాణ్ టిడిపి తో పొత్తు ప్రకటించిన నాటి నుండి ముఖ్యమంత్రి జగన్ మరియు మంత్రులు భయపడుతున్నారని పేర్కొన్నారు .వారాహి విజయ యాత్ర ఉమ్మడి కృష్ణాజిల్లాలో విజయవంతం చూసి వారవ లేక పోతున్నారన్నారు. బుధవారం జరిగిన వారాహి సభకు వేలాది వేలుగా వచ్చిన జనాన్ని చూసి నివేరే పోవడమే కాకుండా స్థానిక మంత్రికి మతిభ్రమించిందన్నారు .ఆ సభ జరగకుండా అనేక రకాల ప్రయత్నాలు చేసిన సభ విజయవంతం అవటం ఇది ప్రజల విజయం అని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని జూదరులకు అడ్డాగా మార్చి మత్తు పదార్థాలను గంజాయిని సరఫరా చేస్తూ స్మగ్లింగ్ గా నియోజవర్గాన్ని తీర్చిదిద్దిన ఘనత స్థానిక మంత్రి దేనని తెలిపారు .కోట్లాదిమంది అభిమానించే పవన్ కళ్యాణ్ ని ఇష్టం వచ్చినట్లు మాట్లాడే ముందు స్థానిక మంత్రి తమ స్థాయిని గుర్తు చేసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి మెప్పుకోసం కొంతమంది ఎమ్మెల్యేలు, మంత్రులు పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నారని అవి మానుకోకపోతే తిరగబడే రోజులు దగ్గరలో ఉన్నాయని చెప్పారు. ఈ సమావేశంలో సాదన బోయిన ఏడుకొండలు, మండల టిడిపి అధ్యక్షులు శలపాటి వీరప్రసాద్, ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాద్, పార్టీ కార్యకర్తలు ,నాయకులు, తదితరులు ఉన్నారు.

విభజన హామీలు మరిచారు : బొర్రా కిరణ్

విశాలాంధ్ర-వీరులపాడు : భారత్ జోడోయాత్రతో యువ నాయకుడు రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్సాహం తీసుకొచ్చారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొర్రా కిరణ్ కుమార్ అన్నారు. స్థానికంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులను బలోపేతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా గురువారం వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో ఆయన గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు దేవరకొండ శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి పోతిరాజు యేసుదాసు లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్ర విజయవంతం కావడంతో కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్ని పార్లమెంటు నుండి బహిష్కరించి దేశమే సిగ్గుతో తలదించుకునేలా చేసిందని దుయ్యబట్టారు.విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ కు తీవ్ర అన్యాయం జరిగిందని ప్రధానమంత్రి ,హెూం మంత్రులు ఇచ్చిన హామీలకే దిక్కు లేకుండా పోయిందని ఆయన అన్నారు. ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్రం ఆంధ్రప్రదేశ్ కు తీవ్ర అన్యాయం చేసిందన్నారు .చెంబుడు నీళ్ళ,తట్టెడు మట్టి ఇచ్చి రాజధాని నిర్మాణం చేసుకోవాలని నరేంద్ర మోడీ చెప్పడం దేనికి సంకేతంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు భావించాలని ఆయన అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో నియంత పోకడల పాలన కొనసాగుతుందని అన్నారు. ఎమ్మెల్యేలు గడపగడపకు నిర్వహిస్తున్న కార్యక్రమం వలన ప్రజలకు ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు., వైయస్ జగన్ పాలన అభివృద్ధిని మరచిన ప్రభుత్వముగా చరిత్రలో నిలచిపోతుందన్నారు. అంతేకాక ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలను అణచివేసే ధోరణిలో ప్రభుత్వ పాలన కొనసాగుతుందని, దీనికి తార్కాణమే చంద్రబాబు నాయుడు అరెస్ట్ అని ఆయన అన్నారు. త్వరలో స్థానిక సమస్యలపై మండలంలో పర్యటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ విజయవాడ పార్లమెంటరీ ప్రతినిధి దేవరకొండ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ డిసిసి మెంబర్ చిట్లూరి ప్రభావతి, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

బాబుకు తోడుగా రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర-గంపలగూడెం : తిరువూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో 23 వ రోజునగంపలగూడెం మండలంలోని పెద్ద కొమిర గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద గురువారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ రిలే నిరాహార దీక్షలు తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ సేవల .దేవదత్, వై. పుల్లయ్య చౌదరి, చెరుకూరు .రాజేశ్వరరావు, డివి. కృష్ణారావు, ఎనగంటి. బలరాంబాబు, రిలే నిరాహారదీక్షకు హాజరై సంగీభావం తెలియజేసిన వాసం .మునియ్య ప్రధాన కార్యదర్శి తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా... చల్లారి. గణపతి ఎన్టీఆర్ జిల్లా టీడీపీ బిసి సెల్ కార్యదర్శి బొల్లికొండ. శ్రీనివాసరావు, జిల్ల మాజీ బీసీ సెల్ కార్యదర్శి పలగాని వెంకటేశ్వరావు. మిద్దె వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండలం పెనుగొలను లో గురువారం షిరిడి సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో "ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం"ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి. రాధాకృష్ణ న్, భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటా లకు పూలమాల లు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి చిన్నారులకు చదువు నేర్పే అంగన్వాడీ కార్యకర్త కె. లింగమ్మకు శాలువా కప్పి సన్మానించి, చీర,జాకెట్ అందజేసి మిఠాయిలు పంచిపెట్టారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సుల్తానా, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి ప్రోత్సాహంతో కళాశాల గ్రంథాలయ విభాగ అధిపతి కె విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించగా ఉపాధ్యాయ స్థానంలో ఉపాధ్యాయ పాత్రను పోషించారు. విద్యార్థులు తమ తమ అధ్యపకులను అనుకరిస్తూ తమ లోని నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఎస్.ఆర్.ఆర్ అండ్ సి.వి. ఆర్ కళాశాల తెలుగు అధ్యపకురాలు డాక్టర్ కె వి శాంత కుమారి ముఖ్య అతిధిగా హజరై విద్యార్థులను ఉద్దేశించి మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఆవశ్యకతను ఆ దిశగా అమలు అవుతున్న పలు సంక్షేమ పథకాలు మహిళల ఆర్థిక స్వతంత్ర్య స్థితిగతుల గురించి వివరించారు.

మంత్రి జోగికి ఓటమి భయం : యడ్లపల్లి

విశాలాంధ్ర-పెడన: వారాహి విజయ యాత్రలో భాగంగా బుధవారం పెడనలో భారీ బహిరంగ సభ విజయవంతం అవటంతో మంత్రి జోగికి ఓటమి భయం పట్టుకుందని పెడన నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు యడ్లపల్లి రామ్ సుధీర్ అన్నారు. పెడన నియోజవర్గంలో ఉన్న సామాన్య ప్రజల దగ్గర నుంచి వ్యవసాయ రంగం, చేనేత రంగం, ఆక్వారంగం, ముస్లిం సమాజం అందరూ కూడా ఈ యాత్రకు పూర్తి మద్దతు తెలిపి విజయవంతం చేశారని అన్నారు. మా అధినేత ప్రశ్నించండి ఒక్కటే నియోజవర్గంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను గురించి ప్రశ్నించారు. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము ఉందా అని అన్నారు. నియోజవర్గ ప్రజలందరూ నిన్ను పెడన నుంచి సాగడంపడానికి సంసిద్ధంగా ఉన్నారు. 2009లో నీ రాజకీయ భవిష్యత్తు పెడన నియోజవర్గం నుంచి మొదలు పెట్టావు. 2024లో నీ రాజకీయ భవిష్యత్తు ముగిసినట్టే అని ఆయన అన్నారు. నియోజవర్గంలో ఎన్ని సమస్యలు ఉన్నాయో సమస్యలన్నీ తీర్చి ప్రజలకు అన్ని రకాలుగా మేము అండగా ఉంటామని రామ్ సుధీర్ తెలిపారు.

ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు సీఎం జగన్ సురక్ష పథకం ఆరంభించారని తిరువూరు శాసనసభ్యుడు కె.రక్షణనిధి అన్నారు. మండలంలోని తెల్లదేవరపల్లి గ్రామంలో గురువారం ఆయన ఈ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పథకం గురిచి, వివరించి, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి రాయల నాగరాణి, ఎంపీపీ పి.మెర్సీ వనజాక్షి, జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

కోర్టు పిటిషన్లలో రూ.20 స్టాంప్‌ను వినియోగించండి

విశాలాంధ్ర-నందిగామ: ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు కోర్టు పిటిషన్లలో గురువారం నుండి రూ.20 స్టాంపును వినియోగించుకోవాలని, నందిగామ బార్ అసోసియేషన్ హాలులో రూ.20 స్టాంపులును, సెక్రటరీ పి ప్రకాష్ విడుదల చేసి, న్యాయవాదులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్కిరాల హనుమంతరావు న్యాయవాది, ఎన్టీఆర్ జిల్లావిజిలెన్స్ కమిటీ మెంబర్, బార్ వైస్ ప్రెసిడెంట్ బొబ్బిళ్ళపాటి భాస్కరరావు న్యాయవాది, బలుసు పాటి సురేష్ న్యాయవాది తదితరులు పాల్గొన్నారు.

జీఈఆర్ పూర్తి చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో బడిఈడు పిల్లల గ్రాస్ ఎన్రోల్‌మెంట్ రేషియో(జీఇఆర్) క్లస్టర్‌వారీ నూరు శాతం నమోదు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. గ్రాస్ ఎన్రోల్‌మెంట్ రేషియోలో భాగంగా బడిఈడు పిల్లల నమోదు ప్రక్రియను స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలోని క్లంప్లెస్‌లోని 91,92 సచివాలయాలను కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యలో బడిఈడు పిల్లల నమోదు సచివాలయ స్థాయి వాలంటీర్లు నూరు శాతం పూర్తి చేయాలన్నారు. బడి బయటున్న 15 నుండి 18 ఏళ్లలోపు బడిఈడు పిల్లల నమోదు చైల్డ్ ఇన్ఫో నమోదు ప్రక్రియ పూర్తి కావాలన్నారు. జిల్లాలోని 21 మండలాల్లోని 10,668 క్లస్టర్లలో 3 లక్షల 16 వేల 072 మంది బడిఈడు పిల్లలను సర్వే చేపట్టాల్సి ఉండగా 97 శాతం పూర్తి చేశాన్నారు. ఇంకనూ 2,232 మంది బడిఈడు పిల్లల వివరాలను నమోదు చేయాల్సి ఉండగా వీటిలో 1608 మంది నగరంలో ఉన్నారన్నారు. దీనిపై నగర పాలక సంస్థ పరిధిలోని ఆయా సచివాలయాలు, విద్యాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి వాలంటీర్ తన పరిధిలోని గృహాల్లో కుటుంబ సభ్యుల్లో 10వ తరగతి చదువుతున్న, పాస్, ఫెయిల్ వివరాలు, 11, 12వ తరగతులు చదువుతున్న, 10వ తరగతి ఉత్తీర్ణులై ఐటీఐ, పాలిటెక్నిక్‌ల్లో ప్రవేశం, ఫెయిలై ఓపెన్‌స్కూల్‌లో అడ్మిషన్ పొందిన వివరాలను నమోదు చేయాలన్నారు. బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని ఏ ఒక్కరూ బడి బయట ఉండరాదని ఆదేశించారు. గిరిపురానికి చెందిన పల్ల రేవంత్ 10వ తరగతి పాసై పాలిటెక్నిక్‌లో చేరి కళాశాలకు వెళ్ళకపోవటాన్ని గుర్తించిన వాలంటీర్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తక్షణమే ఆయన పల్ల రేవంత్ తల్లితో ఫోన్‌లో మాట్లాడి తమ హాజరు సరిపోని విద్యార్థులకు అందించే జగనన్న వసతి దీవెన, విద్యా దీవెన పథకాల్లో ఇబ్బందులు ఎదురవుతాయని తక్షణమే కళాశాలకు పంపాలని సూచించారు. నగర పాలక సంస్థ మున్సిపల్ కాంప్లెక్స్‌లో పలు ప్రభుత్వ శాఖల సమాచారాన్ని తెలిపే బోర్డుల్లో నేటికి కృష్ణా జిల్లా అని వ్రాసి ఉండడం, కొన్ని పేర్లలో ఉన్న తప్పులను తక్షణమే సరిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వీఎంసీ యూసీడీ పీవో శకుంతల, పాఠశాలల తనిఖీ అధికారి రవికుమార్, డిప్యూటీ డీఇవో రవికుమార్, ఉర్దూ డీఈ సదాయితుల్లా పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. పశ్చిమ నియోజకవర్గానికి సంబందించిన సమస్యల పరిష్కారంపై నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో గురువారం కలెక్టర్ ఎమ్మెల్యే వీ.శ్రీనివాసరావు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి సీఎం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వరద ముంపు నుండి రక్షణ కల్పించేందుకు ప్రకాశం బ్యారేజ్ ఎగువ ప్రాంతంలో రిటైనింగ్‌వాల్ నిర్మించేందుకు రూ.7 కోట్ల 3 లక్షల 50 వేలు, రెల్లి కులస్తులకు కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు రూ.50 లక్షలు, మోతి మసీద్ షాదిఖానా నిర్మాణానికి రూ.కోటి, హజరత్ సయ్యద్ అలీ దర్గా అభివృద్ధికి రూ.కోటి, విద్యాధరపురం షాదిఖానా పునఃనిర్మాణానికి రూ.91లక్ష 30 వేలు, మీనార్ మసీద్ అభివృద్ధికి రూ.27 లక్షలు, నూర్ మసీద్ ప్రాంగణంలో మదరసా భవన నిర్మాణానికి రూ.31లక్షల 80 వేలు అంచనా రూపొందించటం జరిగిందని ఆయా పనులను త్వరితగిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత వర్గాలకు చెందిన వారు మరణిస్తే భౌతిక కాయం ఖననం చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారని దళిత శ్మశాన వాటికకు అనువైన స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కాపుల సంక్షేమ భవనాన్ని నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించి సీఎం ఇచ్చిన హామిలను అచరణలోకి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశలో జేసీ డా.పీ.సంపత్‌కుమార్, సబ్ కలెక్టర్ అదితిసింగ్ పాల్గొన్నారు.

రెండోసారి విఫలమైన

కార్గో చర్చలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ సంస్థలో కార్గోలో పనిచేస్తున్న లైసెన్స్ కూలీల కూలి రేట్ల పెంపుపై కార్గో అధికారులతో రెండవసారి జరిగిన చర్చలు విఫలమయినట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.వెంకటసుబ్బయ్య, వేముల రాంబాబు తెలిపారు. ఆర్టీసీ కార్గో సంస్థ ఏర్పడినప్పటి నుండి 2018లో ఆర్టీసీ యాజమాన్యంతో అగ్రిమెంట్ కుదుర్చుకున్న ఆర్టీసీ కూలీలు ఆనాడు ఏమి పెంచలేదని తెలిపారు. తిరిగి 2019లో అగ్రిమెంట్ ఆయన సందర్భంగా కొన్ని పనులకు మాత్రమే నామమాత్రంగా పెంచారని, 2021లో అగ్రిమెంట్ జరిగిన సందర్భంగా ఆరోజు ఉన్న పరిస్థితుల కనుకూలంగా ధరలకు పెంచడం జరిగిందని తెలిపారు. అప్పటి నుండి అనేక రకాల ఇబ్బందులు కార్మికులు గడిచిన రెండేళ్లలో నిత్యవసర సరుకులు, డీజీలు, పెట్రోల్, వంట గ్యాసు, విద్యుత్ బిల్లులు, ఇంటి అద్దెలు, ఇంటి పన్నులు, నీటి పన్ను, చెత్త పన్ను, కూరగాయల ధరలు, విద్య, వైద్య ఖర్చులు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో 2023 అగ్రిమెంట్లో పెంచాలని కోరితే అధికారులు మాట్లాడకపోవటం విడ్డూరంగా ఉందన్నారు. గత నెల 19వ తేదీన మొదటిసారిగా పిలిచి చర్చలు జరిపారని, ఆనాడు కార్మికుల తరఫున యూనియన్ ప్రెసిడెంట్ వెంకటసుబ్బయ్య అన్ని వివరంగా తెలిపారని, మేము ఆలోచించుకొని నాలుగో తేదీన యూనియన్‌తో చర్చిస్తామని చెప్పారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యాజమాన్యం పతిపాదన అంగీకరించేది లేదని 24వ తేదీలోపు సమస్య పరిరష్కరించకపోతే కార్మిక సంఘం(ఏఐటీయూసీ) నిర్ణయం మేరకు సమ్మెబాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. వాస్తవాలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ఎండీ తగిన చర్యలు తీసుకోవాలని లైసెన్స్ కూలీల యూనియన్(ఏఐటీయూసీ) విజ్ఞప్తి చేసింది. ఈ చర్చల్లో కార్గో సీటీఎంలు శేషగిరిరావు, రాజశేఖర్, అధికారుల బృందం, కార్మికుల పక్షాన వెంకటసుబ్బయ్య, రాంబాబు, వాసు, ఆనందు రాంబాబు, శీను పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

దసరా ఏర్పాట్లు పరిశీలించిన సీపీ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఈనెల 15వతేదీన నుంచి ఇంద్రకీలాద్రి పై ప్రారంభంకానున్న దసరా ఏర్పాట్లను ఎన్టీఆర్ జిల్లా సీపీ కాంతి రాణా గురువారం పరిశీలించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా భక్తులు అందరూ ఆనందోత్సవాలతో శాంతి భద్రతల మధ్య ప్రశాంతమైన వాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయు భద్రతా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. ఇంద్రకీలాద్రి ప్రాంతం, దుర్గాఘాట్, స్వాతి సెంటర్, భవానీ ఘాట్, కుమ్మరిపాలెం సెంటర్, పరిసరాలను పరిశీలించారు. అదేవిధంగా పార్కింగ్ ప్రదేశాలు, ప్రసాదం కౌంటర్లు, భద్రత ఏర్పాట్లపై పోలీసు అధికారుల, ఇతర శాఖల అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు జోన్ డి.సి.పి. విశాల్ గున్ని, ఏ.ఐ.జి. ఎం. రవీంద్రబాబు, పశ్చిమ ఏ.సి.పి. డాక్టర్ కె.హనుమంతరావు, ట్రాఫిక్ ఏ.సి.పి. రామచంద్రరావు, సౌత్ ఏ.సి.పి. డాక్టర్ బి.రవికిరణ్ వన్‌టౌన్ సీఐ సురేష్‌రెడ్డి, ఆలయ అధికారులు ఉన్నారు.

కాలవ నాగేశ్వరరావు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల పట్టణంలో 20 సంవత్సరాలు సర్పంచిగా పనిచేసిన కాలవ సీతారామయ్య కుమారుడు కాలవ నాగేశ్వరరావు భార్య రమాదేవి ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గురువారం పరామర్శించారు. కాలవ రమాదేవి సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సామినేని ఉదయభాను, కాలవ వాసుదేవరావు, కాలవ జనార్దన్ రావు, వేమా సురేష్ బాబు, నన్నపనేని నరసింహారావు, కాలవ పెద్దబాబు, ఆవుల రమేష్ బాబు, కోటేరు ముత్తారెడ్డి, దాములూరు మధుసూదన్ రావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

కీసర వద్ద ప్రభుత్వ మద్యం లారీ బోల్తా

విశాలాంధ్ర- కంచికచర్ల: మండలంలోని కీసర గ్రామం వద్ద ప్రభుత్వ మద్యం లారీ రోడ్డుకు అడ్డంగా పడిపోయిన ఘటన గురువారం చోటుచేసుకుంది. సేకరించిన సమా చారం ప్రకారం విజయవాడ డిపో నుండి జగ్గయ్యపేట వెళ్తున్న ప్రభుత్వ మద్యం లారీ కీసర గ్రామం వద్దకు రాగానే అదుపుతప్పి ఒక్కసారిగా రహదారి కి అడ్డంగా పడిపో యింది. స్థానిక ప్రజలు మద్యం బాటిల్స్ తీసుకెళ్లేందుకు సిద్ధమవడంతో స్థానిక ఎస్ఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మద్యం తీసుకెళ్ల కుండా కట్టడి చేశారు. వాహనాలు వెళ్ళేందుకు రోడ్డు క్లియర్ చేసి వాహనాలను పంపించారు. ఈ ఘటనలో లారీ డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి.

చెట్టుకు ఉరి వేసుకుని గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కంచికచర్ల: అనుమానాస్పద రీతిలో గుర్తుతెలియని వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పరిటాల గ్రామంలో గురు వారం చోటుచేసుకుంది. పోలీసులు సమాచారం ప్రకారం గుర్తుతెలియని 35 సంవత్స రాల ఓ వ్యక్తి పరిటాల గ్రామంలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన జరిగింది. ఆచూకీ తెలిసినవారు స్థానిక పోలీసులు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : మూలపాడు పంచాయతీ కార్యాలయంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమా నికి విశేష స్పందన లభించింది. గురువారం జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ గరికపాటి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు, గైనకాలజిస్ట్, పీడియాట్రిక్ స్పెషలిస్టులు గర్భిణులకు పిల్లలకు మరియు గ్రామ ప్రజలందరికీ వైద్య చికిత్సలు నిర్వహించారు. గర్భిణులకు పౌష్టిక ఆహారంగా రాగి జావా, మొలకలు, తృణధాన్యాలతో చేసినటువంటి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాన్ని అంతటిని అమెరికా బృందం సైతం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం తహశీల్దార్ ఎం శ్రీనివాసరావు, ఈవోపీఆర్డి మనోజ్ కుమార్, మూలపాడు గ్రామపంచాయతీ కార్యదర్శి పోసాని అనిల్ కుమార్, గ్రామ వైయస్సార్సీపి సీనియర్ నాయకులు గొట్టుముక్కల పోతురాజు, గరికపాటి రాంబాబు, చింతల వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రారంభం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : ప్రజా ఆరోగ్యానికి భరోసా-జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అనిగండ్లపాడుగ్రామంలో ఎంపీపీ స్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచ్ జ్యోతి బ్రహ్మం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పెనుగంచిప్రోలు జడ్పీటీసీ సభ్యురాలు పూట్ల నాగమణి మాట్లాడుతూ పెదల ఆరోగ్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారని దీనిని పేద వర్గాలు ఉపయోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కనకపూడి భాస్కర్‌రావు, మండల సచివాలయం కన్వీనర్ కన్న మాల శామ్యూల్, సొసైటీ అధ్యక్షులు పిడికిటి కోటేశ్వరరావు, డాక్టరు ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

టైటిల్‌డీడ్ పోయినది

సిరావూరి సుమంత్, తండ్రి సువార్తయ్య (లేటు), వయస్సు 47సం॥రాలు. డోర్ నెం. 32-11/1-4, బి.ఎం.ఆర్.స్ట్రీట్, సి.ఎస్.ఐ. చర్చివద్ద, మొగల్రాజపురం, విజయవాడ-10కు చెందిన వీలునామా పత్రములు (Un Registered) ది. 19-09-2023 నాడు ఉదయం దగ్గరలో ఉన్న జిరాక్స్ షాపువద్ద పోయినవి. కావున ఎవరికైనా దొరికినచో పై అడ్రస్సుకుగాని, లేదా ఫోన్ నెం.9052732087కు తెలుపగలరు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : జగనన్న ఆరోగ్య సురక్షా శిభిరాల్లో ప్రజలంతా పాల్గొని ఆరోగ్య సమస్యలకు పరిష్కారం పొందాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. 57వ డివిజన్‌లోని 237 వార్డు సచివాలయం న్యూఆర్ఆర్ పేటలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్షా ఆరోగ్య శిభిరాన్ని ఎమ్మెల్యే ఎం.విష్ణువర్ధన్, కమిషనర్, డిప్యూటీ మేయర్ శ్రీశైలజారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగంలో అన్ని వార్డుల్లోని ప్రజలందరి ఆరోగ్య సమస్యల వివరాలను వాలంటీర్లు ద్వారా సర్వే చే వారందరిని ఆరోగ్య శిబిరానికి చూపడం జరుగుతుందని అన్నారు. వృద్ధులకు, వికలాంగులకు ప్రాధ్యాన్యతనిచి వారిని వెంటనే పరీక్షించి అవసరమైన మందులు పంపిణీ చేయాలని ఆదేశించారు. శిభిరానికి వెచ్చేసే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగు కుండా చూడాలన్నారు. అనంతరం డివిజన్‌లో పర్యటించి గతంలో జేఎన్ఎన్‌యూఆర్ఎం పథకం కింద 57వ డివిజన్ లోని న్యూరాజరాజేశ్వరీ పేట లో కేటాయించిన గృహాలకు సంబంధించి ఇక్కడ రోడ్లు మరియు డ్రైనేజీలు సరిగ్గా లేకపోవడం వాటికి సంబంధించి అంచనాలు వేసి అందించాలని కమిషనర్ అధికారులకు ఆదేశించారు. గడప గడపలో వచ్చిన సమస్యలు అన్ని పరిష్కరిస్తామని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ఇంట ముంగిట వైద్యం చేయబోతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో 57 వ డివిజన్ కార్పొరేటర్ ఇసరపు దేవి, మున్సిపల్ హెల్త్ ఆఫీసరు, మెడికల్ ఆఫీసర్లు, హెల్త్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నాణ్యమైన వైద్యం : సామినేని

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పేద ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తెలిపారు. జగ్గయ్యపేట పట్టణం,తొర్రగుంటపాలెం అర్బన్ హెల్త్ సెంటర్‌లో కాకాని నగర్,ఆర్టీసీ కాలనీ, సీతారాంపురం రైల్వే వ్యాగన్ రోడ్డు,మీసేవ బిల్డింగు,ముక్త్యాల రోడ్డు సచివాలయాల పరిధి వారికి ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలోని ప్రజలందరి ఆరోగ్య వివరాలు నమోదు చేసి, అవసరమైన వారికి సంబంధిత వైద్య నిపుణులతో ఉచిత వైద్య సేవలు, మందులు అందిస్తామన్నారు. మెరుగైన వైద్యం అవసం మైన వారికి ఇతర పెద్ద ఆసుపత్రులకు సిఫారసు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగున్నర ఏళ్ల పాలనలో పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, విజయవాడ దుర్గగుడి డైరెక్టర్ నంబూరి రవి,పట్టణ కౌన్సిలర్లు కొలగాని రాము,నూకల సాంబ, గుంజుపల్లి వెంకట్రామయ్య,పూసల పుల్లారావు,తన్నీరు నాగేంద్ర, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, సచివాలయాల కన్వీనర్లు కాసర్ల బాలస్వామి, గుంజుపల్లి కృష్ణ,కృపారావు, పట్టణ మహిళా సమైక్య అధ్యక్షురాలు షేక్ మునిహెరా, ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబాబు, వైద్యాధికారులు షేక్ సైల, వి.మోతిబాబు, సి.సీతారాం, బి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే లక్ష్యం

విశాలాంధ్ర-కంచికచర్ల: మండలంలోని గొట్టుముక్కల గ్రామంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోటి జగన్ మోహన్ రావు జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చారని ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార పదార్థాలతో తయారు చేసిన స్టాల్ ను పరిశీలించారు. గర్భవతులు, బాలింతలకు కూడా పౌష్టికాహారాన్ని, మెరుగైన వైద్యాన్ని అందజేస్తే వారి పిల్లల భవిష్యత్తు కూడా మరింత ఆరోగ్యంగా ఉంటుందనే ప్రజారోగ్యం విషయంలో ముఖ్యమంత్రి దృష్టి సారించారన్నారు.గతంలో చిన్నపాటి జబ్బులు చేస్తే స్థానికంగా అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికో లేదా ఆర్ఎంపి వైద్యుడి వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి పెద్ద జబ్బులు చేస్తే విజయవాడ లాంటి పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి కానీ నేడు చిన్నపాటి జబ్బులు, జ్వరాలు వస్తే స్థానికంగానే ప్రభుత్వ వెల్ నెస్ సెంటర్లు ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ఇంటి వద్దకే వైద్యుడు ఆరోగ్య సురక్షతో ఇంటికి వచ్చి ఉచితంగా మందులు అందజేస్తున్న పరిస్థితి పెద్ద జబ్బులు చేస్తే వైద్యారోగ్య సిబ్బంది పరిశీలించి ఫలానా ఆసుపత్రికి వెళ్ళండి ఉచిత వైద్యం దొరుకుతుంది అని చెప్పి పంపిస్తున్న పరిస్థితి రాష్ట్ర చరిత్రలో ఏ ప్రభుత్వం పేదవాడి వైద్యంపై ఇంత శ్రద్ధ చూపలేదు.. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకొని మందులు అందజేయడం నిజంగా గొప్ప పరిణామ మన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తోనే ఇటువంటి సుపరిపాలన సాధ్యమని మరే ముఖ్యమంత్రి కూడా ప్రజలపై, పేదవారిపై ఇంతటి ప్రేమను చూపలేదన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార శంకర్ రావు, జడ్పిటిసి ప్రశాంతి, నాయకులు గుదేరంగారావు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైద్యారోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సత్వర చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రోడ్డు ప్రమాదాల నివారణకు సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆయా శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణపై స్థానిక కలెక్టర్ విడిది కార్యాలయంలో పోలీసి, మున్సిపల్, ట్రాన్స్ పోర్ట్, నేషనల్ హైవే, ఆర్ అండ్ బీ అధికారులతో గురువారం కలెక్టర్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు రోడ్డు భద్రతా సమావేశాలను నిర్వహించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టినప్పటికీ తరచూ ప్రమాదాలు జరుగుతున్నట్లు నివేదికలు అందుతున్నాయన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో 29, జాతీయ రహదారి పరిధిలో 55, ఆర్ అండ్ బీ పరిదిలోని 5 ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మరో 22 చోట్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లు గుర్తించడం జరిగిందన్నారు. ప్రమాదాలను నివారించేందుకు బ్లాక్ స్పాట్లను పునః పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతానికి సంబంధించిన పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్, మున్సిపల్ ఈఈ, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారి, ఆర్ అండ్ బీ ఇంజినీరింగ్ అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని డీటీసీ ఎం.పురేంద్రను ఆదేశించారు. నియమించిన కమిటీ సభ్యులు బ్లాక్ స్పాట్లును తనిఖీచేసి 15 రోజుల్లో నివేదికలు సమర్పించాలని సూచించారు. నగరంలో ప్రస్తుతం ఉన్న 24చోట్ల సిగ్నల్ పాయింట్లుండగా మరో 14 చోట్ల సిగ్నల్ ఏర్పాటు చేయాల్సి ఉందని, గుర్తించిన ప్రాంతాల్లో సిగ్నల్ లైట్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని 105 బస్ స్టాప్‌లు వద్ద బస్సు షెల్టర్‌లు, ఫుట్‌పాత్, జీబ్రా లైన్స్ వంటి ఏర్పాట్లు లేని చోట సత్వరమే ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించే హోర్డింగ్స్‌ను తొలగించి నగరంలోని అనేక ప్రాంతాల్లో రోడ్లు, ఫుట్ పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించటం వల్ల ట్రాఫిక్ ఇబ్బంది కలగటం ముఖ్య కారణంగా గుర్తించిట్లు చెప్పారు. ఈ సమావేశంలో జేసీ డా. పి.సంపత్‌కుమార్, సబ్ కలెక్టర్ అదితిసింగ్, వీఎంసీ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుష్కర్, డీసీపీ ఎం.సత్తిబాబు, అడిషనల్ సీపీ డీ.ప్రసాద్, 2 ట్రాఫిక్ ఏసీపీ జేవీ.నారాయణ, డీటీసీ ఎం.పురేంద్ర, నేషనల్ హైవే పీడీ డీవీ.నారాయణ, ఆర్ అండ్ బీ ఇఇ ఎస్.కృష్ణానాయక్, వీఎంసీ అడిషనల్ కమీషనర్ సత్యవతి, చీఫ్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ జీవీజేఎస్వీ ప్రసాద్ పాల్గొన్నారు.

నీతి ఆయోగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెలో(నీతి ఆయోగ్)ల పోస్టుల భర్తీకి ఈనెల 12వ తేది లోపు ధరఖాస్తు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా అర్థ గణాంక అధికారి ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాల్లో ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెలో పనిచేసేందుకు తాత్కాలిక ప్రాతిపదికన రెండు పోస్టుల భర్తీకు ఈనెల 12వ తేదిలోపు ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పోస్టు గ్రాడ్యుయేషన్ అర్హతతో డేటా అనాలసిస్, ప్రెజెంటేషన్ స్కిల్, సోషల్ మీడియా తదితరాలపై పరిజ్ఞానం కలిగి ఉండాని, స్టైఫండ్ నెలకు రూ.55 వేలు చెల్లించడం జరుగుతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ ధరఖాస్తులను వ్యక్తిగతంగా జిల్లా ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ కార్యాలయం, కలెక్టరేట్ కంపౌండ్ ఎన్‌టిఆర్ జిల్లా చిరునామాకు అందజేయాలని తెలిపారు. ఇతర వివరాలకు ntr.ap.gov.in వెబ్ సైట్‌ను సంప్రదించవచ్చని చెప్పారు.

సమాజాభివృద్ధిలో టీచర్ల పాత్ర సమున్నతమైనది

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో సమున్నతమైనదని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని తొర్రగుంటపాలెంలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ నందు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఉదయభానుని డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వారు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ భవిష్యత్ తరాలను సమున్నతంగా తీర్చిదిద్దడంలో టీచర్లు నిర్వర్తిస్తున్న పాత్ర ప్రశంసనీయమైనది అన్నారు. విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులను అమలు చేస్తూ ప్రపంచ స్థాయి పోటీని ఎదుర్కొనేలా మన పేదింటి పిల్లలను సుశిక్షితులుగా తయారు చేయడంలో ధృడసంకల్పంతో కృషి చేస్తున్న టీచర్లందరికీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అధ్యక్షులు కొమరగిరి భరద్వాజ్,సెక్రటరీ షేక్ కాలేశా,కోశాధికారి బోనం ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతతో వీఎంసీ నూతన భవనం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న నూతన భవనం నూతన సాంకేతికతో నిర్మిస్తున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. నిర్మాణంలో ఉన్న నూతన వీఎంసీ భవనాన్ని కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్ వాణిజ్య ప్రయోజనాల కోసం కేటాయించబడతాయని, వ్యాపారాల కోసం ప్రైమ్ స్పేస్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఫ్లోర్ విస్తారమైన 15,000 చదరపు అడుగులు కలిగి ఉందని, ఒక్కొక్క ఫ్లోర్‌కి రూ.2.5 కోట్లు నగర పాలక సంస్థ సాధరణ నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఫైర్ ఫైటింగ్ సిస్టం అంటే పొగ వచ్చినప్పుడు అలారం మోగటం, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఆటోమేటిక్‌గా వాటర్ మోటర్ ద్వారా నీళ్లతో ఆర్పటం, ఎంత వేడినైన అపగలిగే శక్తీ ఉన్న డబుల్-గ్లేజింగ్ వాక్యూమ్ గ్లాసెస్, వేరియబుల్-ఫ్రీక్వెన్సీ డివైజ్ ఎయిర్ కండిషనింగ్ సిస్టమ్‌లను అంటే అవసరమైనప్పుడు మాత్రమే ఆటోమేటిక్‌గా ఆన్ అయ్యి అవసరంలేని సమయంలో ఆటోమేటిక్గా ఆఫ్ అయ్యే సాంకేతికత, విద్యుత్ వాడకం లాంటి నూతన సాంకేతికతతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పేదలకు న్యాయం చేయటమే లక్ష్యం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కుల, మతాలకు అతీతంగా ప్రతీ పేద, మధ్యతరగతి వారికి న్యాయం జరగాలని వారికి ఉచితంగా విద్య, వైద్యం అందించాలని, రైతులకు, కౌలు రైతులకు అండగా నిలబడాలని వారికి ఆర్థిక భరోసా కల్పించాలని లక్ష్యంతోనే జై హిందుస్తాన్ పార్టీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ పార్టీ అధ్యక్షులు వంగల గోవర్ధన్‌రెడ్డి తెలిపారు.గురువారం గాంధీనగర్ లోని ప్రెస్‌క్లబ్‌లో ఆ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం.ప్రతి ఒక్క ఇంటికి ఉచిత త్రాగునీరు,200 యూనిట్లు వరకు ప్రతి ఒక్క ఇంటికి ఉచిత కరెంట్ అందిస్తామన్నారు.దేవాదాయ ధర్మాదాయ శాఖను పూర్తిగా రద్దు చేస్తాము హిందూ దేవాలయాల ఆలన పాలన వ్యవహారాలను పూర్తిగా హిందూ వ్యవస్థలకు అప్పగిస్తామన్నారు.రాష్ట్ర జంతువుగా గోమాతగా గుర్తుస్తాన్నారు. కల్తీ వస్తువులు, కల్తీ ఆహార పదార్థాలను, కల్తీకి సంబంధించి ఏదైన తయారు చేసే వారిని అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలను తీసుకు వచ్చి కల్తీ అనేది లేకుండ చేస్తామన్నారు.3 సం.ల పిల్లల నుంచి 14 సం.ల పిల్లల వయస్సు వరకు చిరుధాన్యాలతో కూడిన పౌష్టికాహారం ప్రతి నెల ఉచితంగా ఇస్తాము,మహిళల భద్రత మరియు రక్షణ కొరకు ప్రత్యేక పోలీస్ స్టేషన్లుచకఠిన చట్టాలు,అవినీతి అంతం చేయటానికి రాష్ట్ర లోకాయుక్తకు పూర్తి అధికారాలు ఉంటాయన్నారు.అవినీతి నిర్మూలన కోసం కర్ణాటక లోకాయుక్తకు కన్నా మరెన్ని అధికారాలతో ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల నరేష్‌కుమార్‌రెడ్డి,నగర అధ్యక్షులు పి.రాజు,వి.విజయ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

NRI INSTITUTE OF TECHNOLOGY

Approved by AICTE & Affiliated to JNTUK, KAKINADA
Best Industry connect Autonomous Institute with NAAC (A) & NBA

Agiripalli (M), Krishna (Dt), A.P.,Ph : 9391878787, 9390686868

ECET SPOT ADMISSIONS-2023 (B.TECH)

Applications are invited for Spot Admissions to fill the vacancies. Application has to be submitted to Administrative Oficer in Administrative building on or before **09/10/2023**

Admissions will be made as per the guidance of Convenor APECET 2023. At the time of admission, original certificates should be submitted and prescribed fee should be paid. The admission made at this institute is provisional and subjected to ratification by the Convenor, APECET 2023.

Note: Students admitted through spot admissions are not eligible for Tuition Fee reimbursement.

For Admissions Contact : 9391878787

Date : 05/10/2023 — Dr. R. VENKATA RAO, Chairman

మెరుగైన వైద్య సేవలు : ఎమ్మెల్యే మొండితోక

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ మండలంలోని ముప్పాళ్ళ, అనాసాగరం గ్రామాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే మండితోక జగన్మోహన్రావు గురువారం ప్రారంభించారు. ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి పేదల వైద్యానికి జగనన్న పాలనలో పెద్దపీట,ముప్పాళ్ళ గ్రామంలో కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. నందిగామ పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డీవీఆర్ కాలనీలో అనాసాగరంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరికి మూడు రకాల టెస్టులు బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ కి సంబంధించిన పరీక్షలు నిర్వహించి నమోదు చేస్తున్నారని.. అలాగే సత్ర చికిత్సలకు అవసరమైన వారికి ఆసుపత్రికి తరలించి వైద్యం చేస్తున్నారని తెలిపిన శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తూ ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని లక్ష్యంతోనే కార్యక్రమం అమలు చేస్తున్నారన్నారు. వలంటీర్లు సచివాలయాల ద్వారా మన ఇళ్ల ముంగిట ప్రభుత్వ సంక్షేమ పథకాలు జగనన్న సురక్ష ద్వారా ఇంటి ముందుకు ప్రభుత్వ సర్టిఫికెట్లు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటి ముందుకు ప్రభుత్వ వైద్య సేవలు అందించడం దేశంలో ఈ విధంగా ఇంటి ముందు పాలన ఎక్కడా జరగడం లేదు.దేశానికే

జగనన్న పాలన దిక్సూచిలా నిలిచిందని అన్నారు. ప్రతి గ్రామంలో వెల్ నెస్ సెంటర్ల ఏర్పాటు.. ఫ్యామిలీ డాక్టర్ విధానం.. ఇంటి వద్దే వైద్యం.. 108- 104 వాహనాల సేవలు ఆరోగ్యశ్రీ పథకం అమలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీ తెలుగులో కొత్త సీరియల్స్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: బాలీవుడ్ బ్యూటీ సన్నీ లియోన్ ముఖ్య అతిథిగా ప్రారంభం కానున్న తెలుగు మీడియం ఇస్కూల్ అక్టోబర్ 8 నుంచి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, అదేవిధంగా జాబిల్లి కోసం ఆకాశమల్లె అక్టోబర్ 9 నుంచి సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటలకు, జీ తెలుగులో పారంభం కానున్నాయని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎనర్జిటిక్ యాంకర్ రవి, పండు బాబాయ్, అబ్బాయిలుగా గ్రాండ్ ఎంట్రీ ఇవ్వడంతో ప్రారంభమయ్యే లాంచ్ ఎపిసోడ్ బాలీవుడ్ బ్యూటీ సన్నీ లియోన్ సెన్సేషనల్ ఎంట్రీతో అందరినీ మంత్రముగ్ధుల్ని చేస్తుందన్నారు. ఆసక్తికర కథాంశంతో అద్భుతమైన నటీనటులతో రానున్న జాబిల్లి కోసం ఆకాశమల్లె సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైందనీ వివరించారు.

నెలలు నిండని శిశువులను కాపాడిన 'అంకుర'

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట:- అంకుర హాస్పిటల్‌లోని నిపుణులైన వైద్యుల బృందం, అత్యాధునిక మౌలిక సదుపాయాలు సంక్లిష్టతలతో జన్మించిన నవజాత శిశువులకు నూతనత్వాన్ని ప్రసాదించాయి. స్త్రీ, శిశు ఆరోగ్యంలో ప్రత్యేక సేవలందించే ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థ అంకుర ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్, ఒక కవలలతో సహా ఐదుగురు నెలలు నిండకుండానే జన్మించిన శిశువులకు విజయవంతంగా చికిత్స అందించి, వారికి పునర్జీవం కల్పించడం ద్వారా విశేషమైన ఘనతను సాధించారు. ఈ సందర్భంగా విజయవాడ పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులోని అంకుర హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి.వి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ, తమ వద్దకు వచ్చే రోగులు చికిత్స అనంతరం క్షేమంగా తిరిగి వెళ్లడమే తమ లక్ష్యం అన్నారు. నెలలు నిండకుండానే జన్మించిన శిశువులకు ఎదురయ్యే ప్రత్యేక సవాళ్లను నిర్వహించడానికి అత్యాధునిక సౌకర్యాలను ఉపయోగించడంలో శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన వైద్యుల బృందం తమ సొంతమని తెలిపారు. నెలలు నిండకుండానే జన్మించిన నలుగురు శిశువులు, కవలల ప్రాణాలను కాపాడటం తమ ఆసుపత్రి వైద్య బృందం నైపుణ్యానికి, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతికతకు నిదర్శనం అన్నారు. ఈ విజయం తమ రోగుల శ్రేయస్సు పట్ల ఆసుపత్రి నిబద్ధతకు అద్దం పడుతుందన్నారు. అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్‌రావు వున్నం మాట్లాడుతూ, నెలలు నిండకుండానే పుట్టిన ఐదుగురు శిశువుల ప్రాణాలను కాపాడినందుకు తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. శిశువులు అందరిలోనూ సంక్లిష్టతలు ఉన్నాయని, కొంతమందికి ఇతర ఆరోగ్య సమస్యలు కూడా ఉన్నట్లు తెలిపారు. అయితే ఈ క్లిష్టమైన కేసులను విజయవంతంగా చేధించడంలో తమ వైద్య బృందం అంకితభావం, నైపుణ్యానికి నిదర్శనం అన్నారు. అన్ని కేంద్రాల్లో లెవెల్- 3 ఎన్.ఐ.సి.యు., పి.ఐ.సి.యు. వంటి అత్యాధునిక సదుపాయాలతో రోగులకు అగ్రశ్రేణి ఆరోగ్య సంరక్షణ అందించడం పట్ల అంకుర హాస్పిటల్ విశ్వసనీయతను ఈ కేసులు ఉదాహరణ అన్నారు. నెలలు నిండకుండానే పుట్టిన శిశువులను ఆరోగ్యంగా ఇంటికి పంపడానికి సమష్టి కృషి అవసరం అన్నారు. శిశువుల్లో ఎవరూ కూడా హాస్పిటల్ సంబంధిత ఇన్ఫెక్షన్‌కు గురి కాలేదని తెలిపారు. ఆసుపత్రి వైద్యులతో పాటు సిబ్బంది కృషి కూడా ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా శిశువుల తల్లిదండ్రులు ఆసుపత్రి వైద్యులు, రోగులకు కృతజ్ఞతలు తెలిపారు. విలేకరుల సమావేశంలో డాక్టర్ ఇందుశ్రీ సత్తి, డాక్టర్ శ్రీముఖి అనుమోలు, డాక్టర్ రాజా అశోక్ కోగంటి, తదితరులు పాల్గొన్నారు.

ఏఎంపీఎల్ అత్యాధునిక సర్వీస్ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : ఆటోమోటివ్ మాన్యుఫాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏఎంపీఎల్) తన అత్యాధునిక సర్వీసు కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణలో ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఉత్తర్‌ప్రదేశ్ సహా ఆరు రాష్ట్రాలలో విస్తరించిన 105 సర్వీస్ టచ్ పాయింట్ల విస్తృతమైన నెట్ వర్క్ తో.అశోక్ లేలాండ్ సంస్థకు సంబంధించిన అతి పెద్ద డీలర్లలో ఆటోమోటివ్ ఒకటన్నారు. ఆటోమోటివ్ మాన్యుఫాక్చరర్స్ ఈ ప్రాంతంలోని వినియోగదారులకు అసాధారణ రీచ్, సేవలను అందించడంలో తన నిబద్ధతను కొనసాగిస్తోందనీ ఆశాభావం వ్యక్తచేశారు. ఈ సందర్భంగా ఆటోమోటివ్ మాన్యుఫ్యాక్చరర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజీవ్ సంఘ్వి మాట్లాడుతూ ఏపీ, తెలంగాణలో నూతన అత్యాధునిక అశోక్ లేలాండ్ సర్వీసు కేంద్రాన్ని ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది ఈ ప్రాంతంలో అతిపెద్ద వాణిజ్య వాహనాల వర్క్ షాప్ అన్నారు. అశోక్ లేలాండ్ యొక్క బెస్ట్-ఇన్-క్లాస్ ఉత్పత్తులతో పాటు కస్టమర్ల అవసరాలపై మా అవగాహనతో మా కస్టమర్లకు అత్యుత్తమ యాజమాన్య అనుభవాన్ని అందించడానికి మేము ప్రయత్నిస్తామనీ వివరించారు.

8న జిల్లా సీనియర్ జూనియర్ ఆర్చరీ జట్ల ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : కృష్ణాజిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8న నగరంలోని విఎంసి వోల్గా ఆర్చర్ ఫీల్స్ లో ఉమ్మడి కృష్ణా జిల్లాల సీనియర్, జూనియర్ ఆర్చరీ బాల బాలికల జట్లను ఎంపిక చేయడం జరుగుతుందని కృష్ణా జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెరుకూరి కృష్ణకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. రికర్వ్, కాంపౌండ్, ఇండియన్ రౌండ్ విభాగాలలో ఎంపిక జరుగుతుందని ఈ ఎంపికలో పాల్గొనే వారు 2023 అక్టోబర్ 8వ తేదీ ఉదయం 7 గంటలకు వారి ఆధార్ కార్డు, డేటా ఆఫ్ బర్త్ సర్టిఫికేట్, పాస్పోర్టు సైజు ఫోటోలతో వి.యమ్.సి. ఓల్గా ఆర్చరీ ఫీల్డ్ రిపోర్ట్ చేయాలన్నారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు కృష్ణాజిల్లా ఆర్చరీ అసోసియేషన్లో రిజిస్టర్ వారై ఉండాలన్నారు. ఈ ఎంపికలో సెలక్ట్ అయిన వారు 2023 అక్టోబర్ 21వ తేదీ నుండి 24 తేదీ వరకు కడప జిల్లా వేంపల్లిలో జరిగే ఆంధ్రప్రదేశ్ జూనియర్ అండ్ సీనియర్ (మెన్ అండ్ ఉమెన్) అంతర్ జిల్లాల ఆర్చరీ చాంపియన్ షిప్ లో కృష్ణాజిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలియజేశారు.

కూచిపూడి దేవాలయంలో దసరా వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : నాట్య క్షేత్రమైన కృష్ణాజిల్లాలోనికూచిపూడి లో నాట్యాచార్యుల ఇలవేలపైన శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో11 రోజులు పాటు జరిగే శరన్నవరాత్రి మహోత్సవాలకు దేవాలయం ముస్తాబవుతోంది. ఈనెల 19వ తారీఖు నుంచి నుంచి 24వ తారీఖు వరకు శరన్నవరాత్రి మహోత్సవాలు, చండీ హోమాలు, నిత్యాభిషేకాలు ఆలయ ధర్మకర్తల మండలి పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వరి స్వామి దేవాలయంలో కనకదుర్గమ్మ వారికి నిత్యం జరిగే రీతిలో బాలా త్రిపుర సుందరి అమ్మవారికి కూడా వివిధఅలంకారాలు అర్చకులు ఆధ్వర్యంలో జరుగుతాయి. అలాగే 25వ తారీఖున లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలను పూర్ణ దీక్షాపరులు కొండూరు శ్రీకృష్ణయ్య(ఒంగోలు), వేద పండితులు రాళ్లపల్లి ఆంజనేయ శాస్త్రి (మచిలీపట్నం) చింతలపాటి రామకృష్ణ (ఉయ్యూరు) లతో నిర్వహి స్తారు. తొమ్మిది రోజులు దేవీ భాగవతాన్ని అగ్ని మాత్రం హయగ్రీవ రామచంద్రాచార్యులు (పెదపూడి), అమ్మవారికి అయ్యవారికి విశేషఅలంకారాలు పెనుమూడి నాగ నరేంద్ర శర్మ, పూర్ణ చంద్రశేఖర శర్మ, సతీష్ శర్మ, రాకేష్ శర్మ, బాబురావు ల పర్యవేక్షణలో కొనసాగుతాయి. ప్రతిరోజు కార్యక్రమాలను స్థానికులతో పాటు ప్రవాస భారతీయులు సైతం కొనసాగిస్తారు.

బైపాసు రోడ్డుకు మరమ్మతులు

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక మినీ బైపాస్‌రోడ్డుకు వెళ్ళే రాహదారికి మర్మమతులను ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్అండ్‌బి అధికా రులు రోడ్లను మరమ్మతులు చేయించడం పట్ల జనసేన నాయకుడు డా॥మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) కృతజ్ఞతలు తెలిపారు. గురువారం బైపాస్ రోడ్డులో చేస్తున్న మర్మమతు లు ఆర్‌కె పరిశీలించి, తమ పోరాటంతో నేడు అధికారులు స్పందించి మర్మమత్తులు చేయాడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కృతజ్ఞతలు తెలిపిన వారిలో జనసేన నాయకులు షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, దివిలి సురేష్, కె.కిరణ్, శివ, చరణ్, తేజ్, శివాలు ఉన్నారు.

వడ్డపోలమాంబ దేవస్థానంలో ఉత్సవరాట ప్రతిష్ట

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక 8వ వార్డు పెద్ద వీధిలో వెంచేసియున్న వడ్డపోలమాంబ అమ్మవారి దేవస్థానంలో నిర్వహించనున్న శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా గురువారం ఉత్సవ రాట ప్రతిష్ట కార్యక్రమాలు శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వైసిపి జిల్లా నాయకుడు మండలి హనుమంతరావు, నాయకులు వల్లూరిపల్లి సుధాకర్, కొంకితల ఆంజనేయ ప్రసాద్, చుండూరి శేఖర్ స్థానిక పెద్దలు, వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవ రాటను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ ఈనెల 15వ తేదీ నుండి దేవస్థానంలో ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఉత్సవాలు వైభవంగా జరగాలని ఆకాంక్షించారు. రాట ప్రతిష్ట వేడుకల్లో కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సోచ్ నుంచి త్యోహార్ ఫెస్టివ్-23 కలెక్షన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అతిపెద్ద మహిళల ఎత్నిక్ దుస్తులు బ్రాండ్ సోచ్, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పండుగ కలెక్షన్ త్యోహార్ ను విడుదల చేసింది. ఈ కలెక్షన్ సాంప్రదాయ ప్రింట్లను సమకాలీన డిజైన్లతో సజావుగా మిళితం చేయడం ద్వారా సీజన్ యొక్క సారాంశాన్ని సంగ్రహిస్తుంది. పండుగ సీజన్లో తమదైన ముద్ర వేయడానికి రూపొందించబడిన ప్రత్యేకమైన దుస్తులను త్యోహార్ కలిగి ఉంది. పెప్లమ్ టాప్ ల నుండి షరారాలతో జత చేయబడిన కఫ్తాన్లు, చురీదార్ సెట్లు, గౌన్లు, చీరల వరకు ప్రతి ఒక్కటీ హస్తకళ ఆధునికతకు నిదర్శనంగా నిలుస్తుంది. ఈ కలెక్షన్ వివిధ ప్రింటింగ్ పద్ధతులు, నేటి మహిళల డైనమిక్ ప్రాధాన్యతలకు అనుగుణంగా సోచ్ యొక్క దృష్టిని ఏకీకృతం చేసే ప్రామాణికమైన జాక్వర్డ్ వీవింగ్ పద్ధతుల నుండి ప్రేరణ పొందింది. బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ కలెక్షన్ ను ఆవిష్కరించారు. రూ.1999 ప్రారంభ ధరతో, త్యోహార్ కలెక్షన్, ఆన్లైన్ లోనూ, సోచ్ అవుట్లెట్లలో అందుబాటులో ఉంది.

విద్యార్థినులకు మద్దతుగా సంతూర్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విప్రో కేర్స్ సహకారంతో సంతూర్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ ఏడవ ఎడిషన్‌ను ప్రారంభించామని విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ ప్రకటించింది. ఇది 12వ తరగతి, తత్సమాన విద్య అనంతరం ఉన్నత విద్యాభ్యాసం చేయాలని కోరుకునే వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థినులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, ఛత్తీస్‌గఢ్‌లలోని విద్యార్థినులు ఈ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యతో, అట్టడుగు స్థాయిలలో సామాజిక మార్పును పెంపొందించాలన్న తమ నిబద్ధతను ఈ స్కాలర్‌షిప్ కార్యక్రమం ప్రతిబింబిస్తుందని విప్రో లిమిటెడ్ సస్టైనబిలిటీ అండ్ సోషల్ ఇనిషియేటివ్స్ గ్లోబల్ హెడ్ పిఎస్ నారాయణ్ వ్యాఖ్యానించారు.

ద్వైవార్షిక నివేదిక విడుదల చేసిన సీడీఆర్ఐ పయనీర్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విపత్తులు వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యం గల మౌలిక సదుపాయాలపై పెట్టుబడి పెట్టడం ద్వారా పొందే సమగ్ర ప్రయోజనాల గురించి రెసిలెన్స్ డివిడెండ్ వెల్లడిస్తుంది. కోయలిషన్ ఫర్ డిజాస్టర్ రెసిలెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (సీడీఆర్ఐ)తమ ప్రతిష్టాత్మక కార్యక్రమం గ్లోబల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రెసిలెన్సు ద్వైవార్షిక నివేదిక: క్యాప్చరింగ్ ది రెసిలెన్స్ డివిడెండ్ ను విడుదల చేసింది. కేంద్ర మంత్రి - మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్స్ - కిరణ్ రిజిజు ఒక ఉన్నత స్థాయి కార్యక్రమంలో ఈ నివేదికను విడుదల చేశారు.

నవంబర్ 15న 'ఆడుదాం ఆంధ్రా'లో

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : నవంబర్ 15 నుండి నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రలో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వారిని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు క్రీడా ప్రాధికారిత సంస్థ అధికారులను ఆదేశించారు. ఆడుదాం ఆంధ్ర క్రీడల నిర్వహణకు ప్రభుత్వం పంపిణీ చేసిన స్పోర్ట్స్ కిట్లను గురువారం కలెక్టర్ పరిశీలించి క్రీడా ప్రాధికారిత సంస్థ అధికారులను అందజేశారు. అనంతరంఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి యువతలో క్రీడా స్ఫూర్తిని వెలికి తీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే విధంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలు నిర్వహిస్తుందన్నారు. జిల్లాలో నవంబర్ 15 నుండి డిసెంబర్ 21వ తేదీ వరకు నిర్వహించే ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో అధిక సంఖ్యలో పాల్గొనేలా క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. ఐదు క్రీడా అంశాలైనా క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబాడి, ఖో-ఖో విభాగాలలో పోటీలకు సంబంధించి క్రీడా పరికరాలను ప్రభుత్వం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో బేసిక్ విభాగం పురుషులకు ఒక కిట్, మహిళలకు ఒక కిట్‌ను, ప్రొఫెషనల్ విభాగానికి పురుషులకు ఒక కిట్, మహిళలకు ఒక కిట్‌ను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో టెన్ని కాయిట్ రింగ్స్, వాలీబాల్స్, నెట్లు, బ్యాడ్మింటన్ నెట్లు, షటిల్ కాక్స్, కబడ్డీ క్రీడాకారులకు నీ కాప్సి, కోకో క్రీడాకారులకు యాంకిల్స్, క్రికెట్ బేసిక్ క్రీడాకారులకు బ్యాట్లు, హార్డ్ టెన్నిస్ బాల్స్, స్టంప్స్, వికెట్ కీపింగ్ గ్లోజులు, ప్రొఫెషనల్ విభాగానికి బ్యాట్లు, బ్యాటింగ్ పాట్స్, బ్యాటింగ్ బ్లౌజులు, హెల్మెట్, త్రై ప్యాడ్, చెస్ట్ ప్యాడ్, ఎల్ బో ప్యాడ్‌లు, అబ్ డొమినల్ గాడ్స్, వికెట్ కీపింగ్ గ్లాజులు, ప్యాడ్లు, లెదర్ బాల్స్‌ను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గం, జిల్లా స్థాయిల్లో నిర్వహించే క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ క్రీడలను సంబరంగా నిర్వహించి విజయవంతం చేసేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీ డా.పీ.సంపత్‌కుమార్, శాప్ సీఇవో శ్రీనివాసరావు, చీఫ్ కోచ్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం విషసంస్కృతిని వీడాలి

విశాలాంధ్ర-వీరవాసరం: పత్రికా, మీడియాపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విషసంస్కృతి విడనాడాలని ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆంజనేయులు అన్నారు. ఎపిడబ్లుజెఎఫ్ ఆధ్వర్యంలో మీడియా రంగంపై దాడులను ఖండిస్తూ గురువారం వీరవాసరంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ మీడియా రంగం పై జరుగుతున్న దాడులను ప్రజా స్వామ్య వాదులు, రాజకీయ నాయకులు ఖండించాలని కోరారు. న్యూఢిల్లీలో న్యూస్ క్లిక్ కార్యలయంపై మోడి ప్రభుత్వం చేసిన దాడి భావప్రకటనా స్వేచ్ఛ గొంతు నొక్కడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు నాటి ఎమర్జెన్సీ రోజులను గుర్తుకు తెస్తున్నాయన్నారు. ఎటువంటి నేరారోపణలు చేయకుండానే ఉగ్రవాద నిరోధక చట్టం కింద న్యూస్క్ సంస్థ ఎడిటర్ ప్రబీర్పురాయస్థ, అమిత్ చక్రవర్తిని అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. ఇటువంటి చర్యల ద్వారా రాజ్యాంగాన్ని, అది నెలకొల్పి విలువలను, ప్రజాస్వామ్య స్ఫూర్తిని మోడి ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టు ఎడిటర్ ఎ. అమరయ్య, ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు గుండా రామకృష్ణ, నవీన్, వి. రాధాకృష్ణం రాజు, నాని, ఎఎన్టివి. ప్రసాద్, నెల్సన్, సూర్య, ఎస్. శివ, పి మోహన్, సాయిబాబులు పాల్గొన్నారు.

ఏపీడబ్ల్యుజెఎఫ్ జిల్లా అడహక్ కమిటీఏర్పాటు

విశాలాంధ్ర-వీరవాసరం: పత్రికా విలేకర్ల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎపి డబ్ల్యుజెఎఫ్ పని చేస్తుందని ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆంజనేయులు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా సన్నాహక సమావేశాన్ని గురువారం వీరవాసరంలో నిర్వహించారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర నాయకులు నవీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సమాఖ్య చేపట్టబోయే భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ సంఘటితం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చునన్నారు. పారదర్శకమైన నిర్ణయాలు తీసుకోవడంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆదర్శంగా ఉంటుందన్నారు. అనంతరం జిల్లా అడహక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వి. రాధా కృష్ణంరాజు, నాని, ఎన్టివి ప్రసాద్, నెల్సన్, సూర్య, ఎస్. శివ, పి మోహన్, గుండా రామకృష్ణ, సాయిబాబులను కమిటీగా ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపిడబ్లుజెఎఫ్ నాయకులు ఎ. అమరయ్య, వేంద్ర శివప్రసాదు, శంకరరావు, జబ్బీర్, వివిధ ప్రాంతాల నుండి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన విలేకర్లు పాల్గొన్నారు.

రేపు విజయవాడలో డిజిటల్ పెయింటింగ్ ఎగ్జిబిషన్ & సేల్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ : ఈనెల 7వతేదీన విజయవాడలో డిజిటల్ పెయింటింగ్ ఎగ్జిబిషన్ అండ్ సెల్ ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం బాలోత్సవ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ మెట్రో నగరాలకు మాత్రమే పరిమితమైన కొన్ని కళా సంస్కృతులను మన విజయవాడ నగరంలో పెంపొందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ కి చెందిన ప్రముఖ ఆర్టిస్ట్ అనుపోజు జయశ్రీ ప్రభాకర్ గారిచే శ్రీప్రభాతాలు అనే పేరుతో అక్టోబర్ 7, 8 తేదీల్లో రాఘవయ్య పార్క్ ఎదురుగా ఉన్న బాలోత్సవ్ భవన్ మొదటి అంతస్తులో నిర్వహిస్తున్నట్లు ఎగ్జిబిషన్ చెప్పారు. ఈ ఎగ్జిబిషన్ ను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు లాంఛనంగా ప్రారంభించనున్నారని చెప్పారు. ప్రవేశం ఉచితమని కళాకారులు, కళాభిమానులు,కళాపోషకులు సందర్శించవచ్చని అలాగే నచ్చిన పెయింటింగ్ ని కొనుగోలు చేయొచ్చని తెలిపారు. అక్టోబర్ 8వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎగ్జిబిషన్ ఉంటుందని...ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రముఖ డిజిటల్ ఆర్టిస్ట్ అనుపోజు జయశ్రీ ప్రభాకర్ గారిచే డిజిటల్ పెయింటింగ్స్ ఎలా చేయాలి అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు ఉంటుందని తెలిపారు. అనంతరం డిజిటల్ పెయింటింగ్ కాంటెస్ట్ లో గెలుపొందిన విజేతలకు ప్రసంశా పత్రాలు జ్ఞాపికలు లను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి టాలీవుడ్ హీరోయిన్ మసూద మూవీ ప్రేమ్ మిస్.భాందవి శ్రీధర్ ప్రత్యేక అతిథిగా హాజరవుతున్నారని, అలాగే హైదరాబాద్, విజయవాడ నగర ప్రముఖులు పలువురు అతిథులుగా హాజరవుతున్నారని తెలియజేశారు. ఈ సమావేవంలో ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ కన్వీనర్ సునీల్ కుమార్ అనుమకొండ, కోకన్వీనర్ గిరిధర్ అరసవల్లి, కార్యక్రమ నిర్వాహకుడు స్ఫూర్తి శ్రీనివాస్, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ మహిళా విభాగం సభ్యురాలు సంధ్యారాణి, జాషువా సాంస్కృతిక వేదిక ప్రధాన కార్యదర్శి గుండు నారాయణరావు తదితరులు సభ్యులు పాల్గొన్నారు.

నేషనల్ క్రికెట్ లీగ్‌కి ఎంపికైన వీపీఎస్ సిద్ధార్థ విద్యార్థులు

విశాలాంధ్ర-విజయవాడ: నేషనల్ క్రికెట్ లీగ్‌కు వీపీఎస్ సిద్ధార్థ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మేడ సీతారామయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబర్ 11, 12వతేదీల్లో హైదరాబాద్‌లో జరగబోయే నేషనల్ క్రికెట్ లీగ్‌కు విద్యార్థులు ఎంపికైయ్యారని తెలిపారు. తాడేపల్లిగూడెం ఎక్సస్ అకాడమీలో జరిగిన నేషనల్ క్రికెట్ సెలెక్షన్స్ అండర్-14 లెవెల్‌లోకి పూజిత్, ఆర్.శివ, హిత్ జైన్, వై.ఆదిత్య ఉదయ్, ఎ.లిఖితాక్ష్ ఎంపికైయ్యారని, అండర్-16లో జె.గౌతమ్, ఎ.ప్రణయ్, వై.వీ.శ్రీమంత్‌లు ఎంపికైయ్యారని పేర్కొన్నారు. కోచ్ డీ.బీమరావును విద్యార్థులందరినీ పాఠశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ సీతారామయ్య, వైస్ ప్రిన్సిపాల్ రోజ్‌మేరీ అభినందించారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి మించిన వృత్తి మరేది లేదని, ఈ వృత్తిలో ఎంతో గొప్పదని స్థానిక కార్పొరేటర్ కొండాయగుంట మల్లీశ్వరి బలరామ్ అన్నారు. గురువారం అంతర్జాతీయ టీచర్స్ డే పురస్కరించుకుని బిఆర్‌టిఎస్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య, విజ్ఞానాన్ని అందించి సమసమాజ స్థాపనకు దోహపడాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని అంకీతభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ గురువు స్థానానికి ఉన్న గౌరవాన్ని మరింతగా ఇనుమడింజేయాలని హితవు పలికారు అనంతరం సూర్య ప్రభ, కళ్యాణీ, మాణిక్యంను సత్కారించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆర్.రామకృష్ణప్రసాద్, క్లబ్ అధ్యక్షులు వాకర్ గుర్రం ఏడుకొండలు, కార్యదర్శి కొండాయగుంట రాము, కోశాధికారి వాకర్ డాక్టర్ బ్రహ్మదేశం వసంతకుమార్, బత్తిన సీతారామయ్య, ఆంజనేయ రాజు, పోతుల విల్సన్ రాజు, నాగ మల్లిక, షఫీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

పెద్ద కోమేరాలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-గంపలగూడెం : పెద్ద కోమేర గ్రామంలో గురువారం ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆరోగ్య సురక్ష క్యాంప్‌నకు ప్రజలు హాజరై దీర్ఘకాలిక, స్వల్పకాలిక, సీజనల్ వ్యాధులకు పరీక్షలు చేయించుకున్నారు. ఈ క్యాంపులో గంపలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఊటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, తిరువూరు వైద్య సిబ్బంది, పాల్గొని వివిధ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. మాతా శిశు సంక్షేమ శాఖ వారు పోషక పదార్థాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎర్రమల. పిచ్చిరెడ్డి, తహసిల్దార్ జి. బాల కృష్ణా రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జి. శ్రీనివాసరెడ్డి, గంపలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శృతి, ఊటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సురేష్, తిరువూరు పిల్లల వైద్యులు వాసవి, తిరువూరు ఆర్థోపెడిక్ వైద్యులు భాను తేజ గ్రామ సర్పంచ్ వేముల. కస్తూరి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రమల. రామిరెడ్డి , అను మోలు. కృష్ణారావు, రామిశెట్టి. శ్రీరామ్ మూర్తి, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.